నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

## వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యను కలసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



**నవతెలంగాణ-వరంగల్**

వర్ధన్నపేట నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన కేఆర్.నాగరాజు మంగళవారం జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య, అద నపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వ కంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య నాగరాజుకు అభినందనలు తెలిపారు.


## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి : రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య



**నవతెలంగాణ-సుబేదారి**

విద్యార్థులు విద్యార్థిదశనుండే విద్యతోపాటు, సత్ప్రవ ర్తనతో ఉన్నత లక్ష్యాలతో ఎదగాలని సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిటైర్డ్ డీఎస్పీ దామెర న ర్సయ్య అన్నారు. మంగళ ప్రభుత్వ సుబేదారి హైస్కూల్ లో 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్', 'ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్' ఉభయసంస్థల అధ్వర్యం లో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాసశిక్షణ' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశా లల్లోనే ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులుంటారని మీ భవిష్యత్తుకు పాఠశాలదశలోనే చక్కటి పు నాది వేసుకోవాలని ఆకాంక్షించారు. ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు, మోటివేష నల్ స్పీకర్ కజాంపురం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఎన్నుకుని తద నుగుణంగా ప్రణాళికను చేసుకొని ఆత్మవిశ్వాసంతో గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.నెహ్రు,సంస్థకార్యదర్శి తేరాలయుగంధర్, టీచర్లు ఆనంతుల సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ నేతల నజర్



**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి వేగంగా పనులను చక్కదిద్దుతున్న నేప థ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నామినేటెడ్ పోస్టుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే సీఎం కార్పొరేషన్ చైర్మ న్‌లుగా వ్యవహరిస్తున్న వారి పదవులను రద్దు చేయడంతో ఆశావహుల్లో ఆసక్తి మరింత రేకెత్తింది. ఇప్పటికే ఎమ్మెల్యేల పై ఒత్తిడి తీసుకురావడం ప్రారంభమైంది. గత పదేండ్లుగా పదవులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కాంగ్రెస్ నేతలు పదవుల పందేరం త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తుండడంతో ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.

గత పదేండ్లుగా ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీ రా ష్ట్రంలో అధికారంలోకి రావడం సీఎం రేవంత్‌రెడ్డి హామీలను ఒకపక్క నెరవేరుస్తూనే, మరోవైపు ఇప్పటి వరకు కార్పొరేషన్ చైర్మన్‌లుగా వ్యవహరిస్తున్న వారి పదవులను రద్దు చేయడం తో కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఆశలు రేకెత్తాయి. త్వరలోనే నామి నేటెడ్ పోస్టులను భర్తీ చేసే అవకాశాలున్నాయని భావిస్తున్న నేతలు ఇప్పటి నుండే వారి ప్రయత్నాలను ముమ్మరం చేశా రు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికె ట్‌నాశించి భంగపడ్డ పలువురు నేతలు ఎమ్మెల్సీ పదవులతో పాటు కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఆశిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయ్యాయి. జనగా మ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్సీలు పల్లారాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి ఎమ్మెల్యేలుగా ఎన్నికవ డంతో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. 'పల్లా' వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మె ల్సీగా వ్యవహరించగా, 'కడియం' ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మె ల్సీ అయ్యారు. ఈ రెండు పదవుల కోసం జిల్లాలో కాంగ్రెస్ నేతలు పోటీపడనున్నారు.

అంతేకాకుండా గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కా ర్పొరేషన్ చైర్మన్ పదవులు సైతం అధికంగానే ఇచ్చారు. కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కించుకోవడానికి నేతలు ఇప్పటి నుండే తమ ప్రయత్నాల ను ముమ్మరం చేస్తున్నారు.

**ఎమ్మెల్సీ పదవుల కోసం..**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌నాశిం చి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి, పరకాల కాంగ్రెస్ టికెట్‌నా శించి భంగపడ్డ ఇనుగాల వెంకట్రాంరెడ్డితోపాటు వర్ధన్నపేట లో నమిండ్ల శ్రీనివాస్, మహబూబాబాద్ నియోజకవర్గంలో బెల్లయ్యనాయక్, నునావత్ రాధ, డోర్నకల్‌లో నెహ్రూనా యక్, భూపాల్‌నాయక్, స్టేషన్‌ఘన్‌పూర్‌లో దొమ్మటి సాం బయ్య, డాక్టర్ బొల్లెపల్లి క్రిష్ణ, అమృతరావు, పాలకుర్తిలో ల కావత్ లక్ష్మీనారాయణనాయక్‌లు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశారు. వీరంతా నామినేటెడ్ పదవుల రేసులో పోటీపడు తున్నారు. ఆయా నియోజకవర్గాలలో ఎమ్మెల్యే లుగా గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరిని వివిధ పదవుల్లో సర్దుబాటు చేయాల్సి వుంది. వీరే కాకుండా ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నేతలు సైతం జిల్లాస్థాయిలో నామినేటెడ్ పదవుల పై దృష్టి సారించారు.

త్వరితగతిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నేతలకు స ముచిత ప్రాధాన్యం కల్పించాలని నేతలు కోరుతున్నారు.

## దస్త్రాల మాయంపై సమగ్ర విచారణ జరిపించాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య



**నవతెలంగాణ-మట్టెవాడ**

పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై విచారణ జరిపి బాధ్యు లపై కఠినంగా చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాం డ్ చేశారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో నిర్వ హించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి మంగళవారం జిల్లా అధ్య క్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్ ఫైల్స్ మాయం ఘటనలో ఓఎస్డీపై కేసునమోదు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయకుండా క్షేత్ర స్థాయిలో పూర్తి సమగ్ర విచారణ జరిపించి బాధ్యుల పైన చట్టప్ర కారం చర్యలు తీసుకోవాలని జీఎంపిఎస్ జిల్లా కమిటి ప్రభుత్వాన్ని డి మాండ్ చేస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మిగిలిఉన్న గొర్రెల పంపిణీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లాఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, బం డారు నారాయణ, గంటే సమ్మయ్య, బుడియం రాజయ్య, జిల్లా డైరెక్టర్ సంపత్, దాసరి కార్తీక్, దొంగల కుమార్, గంద్రకొట్టి కుమార్, గాజ రా జు, గంద్ర కోటి పవన్, తొట్టె భీమన్న, కాసాని పరశురాములు, ఉడుత సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుకు శుభాకాంక్షలు



**నవతెలంగాణ-కాశిబుగ్గ**

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై ఇటీవల ప్రమాణ స్వీ కారం చేసిన కెఆర్.నాగరాజు కు మంగళవారం పలువురు శుభాకాం క్షలు తెలియజేశారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్, గోనే రవీందర్ లు మంగళవారం హనుమకొండలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.


## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**నవతెలంగాణ-ఆత్మకూరు**

మంగళవారం మండలంలోని హౌజుబుజుర్గు గ్రామ మాజీ సర్పం చ్ షేక్ ఇమామ్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రే వూరి ప్రకాష్‌రెడ్డిని పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే సాల్వతో సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు మండ కుమారస్వామి, సయ్యద్ భస్కీర్, షేక్ సైదోలి, సయ్యద్ మౌలానా, షేక్‌కమల్, షేక్‌చిన్నవలి, సయ్యద్ ఖైమా యాకుబ్, బొబ్బిలి,ఆటో కరీం, సలీం, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల పంచాయతీ కార్యదర్శులు



**దామెర :** పరకాల శాసనసభ్యులుగా ఎన్నికైన రేవూరి ప్రకాష్ రెడ్డిని హనుమకొండలోని ఆయన స్వగృహంలో దామెర మండల పంచా యతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్షం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, పరకాల డివిజన్ అధ్యక్షులు మనోహర్, యాద గిరి, వేణుమాధవ్, అన్నపూర్ణ, పద్మ, సరళ, అనుష పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

**నవతెలంగాణ-డెస్క్**

బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ కూడలిలో ధ ర్నా, రాస్తారోకో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశం సారం జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు ధీరజ్ సాహూ అక్రమ ఆస్తులకు నిరసనగా ర్యాలీ ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు. అక్రమంగా సంపాదించిన జార్ఖం డ్ ఎంపీ ధీరజ్ సాహూ ఇంటిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ,ఇన్కమ్ టా క్స్ అధికారులు దాడి చేయగా అక్రమంగా సంపాదించిన రూ.350 కోట్ల నగదు నిల్వలు బయటపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్త బిక్షపతి ,సోమరాజు, గురు ప్రసాద్, మేఘనాథ్ ,రంజిత్ ,నిరంజన్ ,గోపి, విజయ్ ,ప్రశాంత్ ,తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



**నవతెలంగాణ-మట్టెవాడ**

భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేలా అధికారులు చర్య లు చేపట్టాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశించారు. వరం గల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆలయనికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసిఅమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పూజానంతరం ఎ మ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మ వారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు. అనంతరం కూడా కాన్ఫ రెన్స్ హాల్లో కూడా అధికారులతో సమావేశం నిర్వహించి నగరాభివద్ధి కార్యక్రమా లపై సమీక్ష నిర్వహించి భద్రకాళి ఆలయ మాడవీధుల ప్రగతి గురించి అడిగి తెలు సుకున్నారు. మాడవీధుల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, వరంగల్ నగరాభి వృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాను అడిగి తెలుసుకోని వాటి నిర్వహణకు కావలిసిన నిధులు ముఖ్యమంత్రి తో మాటా డి వెంటనే మంజూరు చేయిస్తానని అభివద్ధి పనులను దరిత గతిన పూర్తి చేయాల ని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అధికారులు అజిత్ రెడ్డి, భీమ్ రావు, వరంగల్ రెడ్‌క్రాస్‌సంస్థ ప్రతినిధి ఈవీ.శ్రీనివాసరావు, వరంగల్ నగర ప్రముఖ పారిశ్రామిక వేత్త ముప్పిడి విజయ్ కుమార్‌రెడ్డి తదితరులు వున్నారు.

## పంట పొలాల్లోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు



**నవతెలంగాణ-దామెర**

ఆర్టీసీ బస్సుఅదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయి ప్రయాణి కులకు గాయాలైన సంఘటన మంగళవారం హనుమకొండ జిల్లా దా మెర మండలం ఓబులాపూర్ వద్ద 163 నేషనల్ జాతీయ రహదారిపై జరి గింది. స్థానికులు, కండక్టర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు హనుమకొండ నుండి ఏటూరు నాగారం వెళ్తున్న క్రమంలో ఒగ్లాపూర్ దాటిన తర్వాత అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరో 15మందికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదం సంభవించే సమ యంలో అందులో 57 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సంఘట న జరిగిన వెంటనే సానికులు 108 కి సమాచారం అందించగా గాయాలైన వారిని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలానికి ఆర్టీసీ ఉన్నతాధికారులు చేరుకుని పరిశీలించారు.

## ఎస్‌టీపీ నిధుల దారి మళ్లింపు..?

- స్థల వివాదం సాకుతో పనులు జాప్యం
- రూ.140 కోట్లు దుర్వినియోగమేనా..
- చొద్యం చూస్తున్న అధికారులు

**నవతెలంగాణ-వరంగల్**

మహానగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వివిధ అభివృద్ధి పనులైన రహదారులను అభివద్ధి చేస్తూనే అదే విధంగా మురుగు నీటిని శుద్ధికరణ చేయుటకు నగరంలో 2019లో మూడు మురికి నీటి శుద్ధీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం రూ.200 కోట్లను విడుదల చేసి నట్టు సమాచారం. అందులో రెండు ఎస్టీపి పనులు పూర్తవగా రెడ్డిపురంలోని ఎస్ టీపీ నిర్మాణ పనుల చేయవలసిన నిధుల్లో నుండి రూ.140 కోట్లను ముగ్గురు మా జీ ఎమ్మెల్యేలు అధికారులపై ఒత్తిడి చేయగా వేరే అభివద్ధి పనులకు మళ్లించారని సమాచారం. ఇప్పటి వరకు రెడ్డిపురంలోని ఎస్టీపీ నిర్మాణం పనులు, స్థల వివా దంలో ఉందనే సాకుతో పనులు ప్రారంభించడానికి అధికారులు జాప్యం చేయ డంతో ఇంతవరకు ఎస్టీపీ నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదని పలువు రు అనుకుంటున్నారు. ఎస్టీపీ నిధులను వేరే అభివద్ధి పనులకు కేటాయించడానికి ఇంజనీరింగ్ చీఫ్ మాత్రం ఒప్పుకోలేదని సమాచారం. ఆ నిధులను వేరే అభివద్ధి పనులకు మళ్లించడం వల్ల మాజీ ఎమ్మెల్యేలకు మధ్య వాటాల రూపంలో పంపిణీ చేసి అధికారులు మాత్రం చోద్యంగా చూసారని ఆరోపణలు వినవస్తున్నాయి. నేషనల్ గ్రీనరీ ట్రిబ్యునల్ ఆమోదం పొందిన తర్వాతనే ఎస్ టీ పీ నిధులను వేరే అభివద్ధి పనులకు మళ్లించడానికి అవకాశం ఉంటుందని పలువురు అనుకుంటు న్నారు. కానీ నేషనల్ గ్రీనరీ ట్రిబ్యునల్‌కు తెలప కుండా ఆ నిధులను మళ్ళించినారని చర్చసాగుసంది.

ఎస్టీపీ నిధులను మళ్లించడం వల్ల మాజీ ఎమ్మెల్యే లకు సంబంధిత అధికారు లకు మాత్రమే ప్రయోజనం కలిగిందనే వాదనలు వినవస్తున్నాయి. మూడు ఎస్ టీపీ నిర్మాణ పనులలో రెండు ఎస్టీపీ లు పనులు పూర్తి అయి మూడవ ఎస్టిపి 100 ఎంఎల్‌డీ నిర్మించేందుకు రెడ్డి పురంలో సంబంధించిన అధికారులు వెళ్లి స్థల పరిశీలన చేసిన తర్వాత ఆ స్థలం వివాదంలో ఉన్నదని ఆలస్యంగా అధికారులు చెప్పడంతో అక్కడి ఎస్టీపీ నిర్మించేందుకు తీవ్ర జాప్యం అయిందని, అందువల్ల ఎస్ టీ పీ నిర్మించేందుకు వివాదం లేని స్థలాలను పరిశీలించకుండా, అధికారుల నిర్లక్ష్యం చేశారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అందువల్లనే ఆ నిధులను మాజీ ఎమ్మెల్యేలు మళ్లించుటకు ప్రయత్నం చేసినప్పుడు అధికారులు ఉన్నత అధికారులకు రికమెండ్ చేయడం వెనుక ఆంతర్యమేమని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికీ 100 ఎంఎల్‌డీ ప్లాంట్ ను నిర్మిస్తారో లేదో అనే సందిగ్ధత నెలకొంది.

**ఎస్‌టీపీ నిధులు దుర్వినియోగం :**

**అరూరి కుమార్, వరంగల్**



రెడ్డిపురంలో 100 ఎంఎల్‌డీ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును నిర్మించేందుకు రూ.140 కోట్ల నిధులు వెచ్చించినప్పటికీ అక్కడ నిర్మించకుండా ఆ నిధులను వేరే అభివద్ధి పనులకు చేయుటకు మళ్లించారు. ముందస్తుగా నేషనల్ గ్రీనరీ ఆమోదం పొందిన తర్వాతనే ఎస్‌టిపి నిధులను వేరే అభివద్ధి పనులకు మళ్ళించాలి. కానీ ఇంతవరకు నేషనల్ గ్రీనరీ ట్రిబ్యునల్ ఆమోదం పొందకుండానే ఎస్‌టీపీ నిధులను వేరే అభివద్ధి పనులకు మళ్ళించారు.

**ఎన్‌జీటీ ఆమోదం అవసరం లేదు :**

**ప్రవీణ్‌చంద్ర , ఎస్ఈ జీడబ్ల్యుఎంసీ**



రెడ్డిపురంలో స్మార్ట్ సిటీ పథకం కింద ఎస్‌టీపీ నిర్మాణ పనులను ప్రారంభించడానికి, స్థల వివాదం కావడం వల్ల జాప్యమైంది. ఆ నిధులను మళ్లించేందుకు ఎన్‌జిటి ఆమోదం అవసరం లేకుండానే ఇతర అభివద్ధి పనులకు మళ్లించవచ్చు. వేరే పథకం ద్వారా ఎస్‌టిపి నిర్మాణం పనులు చేయడానికి అవకాశం ఉన్నది.

## ప్రభుత్వ విధానంలో మార్పును కోరిన ప్రజలు

- టీవీవీ నేత ప్రొఫెసర్ వెంకట్‌నారాయణ



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

తెలంగాణ రాష్ట్రంలో సాగిన నిరంకుశ కుటుంబ అప్రజాస్వామిక పాల నలో సామాజిక న్యాయం కొరవడడంతో ప్రజలు మార్పును కోరుకు న్నారని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక ప్రతినిధి ప్రొఫెసర్ వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ ఉద్య మకారులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారన్నారు. రాష్ట్ర సహజ వనరులు అన్యాక్రాంతం కావడం, నిరుద్యోగ యువత ఆశలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల చల్లడంతో ప్రభుత్వ విధానంలో మార్పు రావాలని ప్రజలు కోరుకొని ఎన్నికల్లో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్న విషయం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ముఖ్య ఘట్టంగా పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడడానికి వరంగల్ ఉమ్మడి జిల్లా యువత మేధాయి వర్గం మహిళలు అందరూ ఎవరి బాధ్యత వారు నిర్వర్తించారు. 12 నియోజక వర్గాల్లో పది స్థానాలు కాంగ్రెస్ పార్టీకి గెలిపించి ప్రభుత్వం ఏర్పడటానికి వరంగల్ ఉమ్మడి జిల్లా ఒక కీలక పాత్రను పోషించింది. వరంగల్ ఉమ్మడి జిల్లా అభివద్ధి లో వెనుకబడిన విషయాన్ని నూతన శాసన సభ్యులు, ఇద్దరు మంత్రులు సమ్మక్క- సారలమ్మ వారసు లుగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేయాలని ప్రజల పక్షాన తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర కమిటీ కోరుతున్న ది. నేడు ప్రతిపక్షంలో ఉన్న నాటి అధికారపక్షం హుందాగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నందించాలని కోరారు.

ఈ సమావేశంలో సోమ రామ్మూర్తి, పుల్లోరి సుధాకర్, రాచకొండ ప్రవీణ్, చింతకింది కుమారస్వామి, లింగారెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి సోమిడి శ్రీనివాస్, డాక్టర్ కె వీరాస్వా మి, డాక్టర్ ఎం.వీరాస్వామి, ఆర్టీసీ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు.



## మాకేది 'మహాలక్ష్మీ'... పల్లెల్లో కానరాని ఆర్టీసీ సేవలు

**నవతెలంగాణ-సంగెం**

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థకు చెందిన పల్లె వెలుగు/ఎక్స్ ప్రెస్ బస్సులలో ప్రయాణం చేసే మహి ళలకు మహాలక్ష్మి పథకంలో ఉచితంగా ప్రయాణం చేసే అ వకాశాన్ని కల్పించింది. ఇందులో భాగంగా సో నియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని కొత్త ప్రభుత్వం అమలులోకి తె చ్చింది. కానీ మండలంలో కొన్ని ఊర్లలో అసలు బస్సు సౌకర్యమే లేదు. మేము ఎలా ప్రయాణం చేయాలనేది మహిళల ఆవేదన. షాపురం, లోహిత, రాంచంద్రా పురం, ఆశాలపల్లీ, ఎల్గూర్ రంగంపేట, నర్సానగర్, కొ త్తగూడెం, గాంధీనగర్ గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌక ర్యం కల్పించలేదు. దీంతో ప్రైవేటు వాహనాల ద్వారా తమ అవసరాల కోసం ఎక్కువ ఖర్చు అయినప్పటికీ రాకపోకలను నిర్వహిస్తున్నారు. కొత్తగా వచ్చిన ప్ర భుత్వం స్త్రీలకు ఉచిత బస్సుసర్వీసును కల్పించడం వల్ల ఆయా గ్రామాలలో ఉన్న మహిళలు మేము ఎం దుకు ఆ పథకంలో భాగం కాకూడదని ప్రశ్నిస్తున్నారు. అ న్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

**మా ఊరికి బస్సు నడపాలి : కొయ్యల సంధ్యారాణి, లోహిత**



మహిళలందరికీ సమా న హక్కును కల్పించా లంటే ప్రతి గ్రామానికి బస్సు నడపి, అందరికీ మహాలక్ష్మి పథకాన్ని అందించాలి. మా ఊరికి అధి.కారులు, ప్రజా ప్రతినిధులు చొరవచూపి బస్సువచ్చే విధంగా చేయాలి. మా ఊరికి బస్సు రానప్పుడు మేము ఏ విధంగా మ హాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకోవాలో అధికారులే చెప్పాలి. మహిళలు ఇతర ప్రదేశాలకు వెళ్లాలంటే 3,4 కిలోమీటర్లు నడిస్తే గాని బస్సు దొరకదు.

**బస్సు రాక బడి మాన్పించే పరిస్థితి :**

**బందెల అంజలి, ఎల్గూర్ రంగంపేట**



గ్రామాల నుండి పట్టణా లకు వెళ్లి చదువుకునే మహిళ లకు బస్సు ప్రయాణం సురక్షి తంగా ఉండేది. కానీ విద్యా ర్థులు బస్ పాస్ తీసుకున్న ప్పటికీ బస్సు రానందున కళా శాలలకు ఎలా వెళ్లాలో తెలి యక కొంతమంది చదువును మానేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. కొత్తగా వచ్చిన ప్రభుత్వం వెంటనే మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించి మహాలక్ష్మి పథకంలో మమ్మల్నిమా ఊర్లో చదువుకునే మహిళల్ని భాగస్వాములను చేయాలి.

**పల్లెల్లో ఉచిత బస్సు సౌకర్యం వద్దా :**

**కత్తి రాధిక, రాంచంద్రాపురం**



పట్టణాలలో ఉండే ఉద్యోగస్తులైన మహిళలు కొత్తగా ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం ద్వారా బస్సు లలో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే మరి పల్లెల్లో ఉండే మాకు ఆ సౌకర్యం వద్దా? మేము గ్రామాల్లో పేదరికాన్ని అనుభవిస్తున్నాం కదా మాకు ఎందుకు వద్దు పట్నంలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమా? ఇది గమనించి వెంటనే పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి.పేద మహిళలకు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ప్రకటించాలి.

నవతెలంగాణ
హనుమకొండ
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**నవతెలంగాణ-సుబేదారి**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హుస్నాబాద్‌లోని నివాసంలో మంత్రిని మంగళవారం కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**నవతెలంగాణ-వేలేరు**

మండలంలోని జెడ్పీహెచెస్ మల్లికుదుర్ల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు కీర్తి శ్వేత, గగిల్లా షాలిని, మోడెమ్ రిషి, మోడెమ్ రోహిత్, కీర్తి సాయికిరణ్ లు ఎంపికైనట్లు హెచ్ఎం కే.జయసాగర్, పీఈటీ సుమలత తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ విద్యార్థులు అండర్ 14-17 సంవత్సరాల బాల బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ కనపిరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను జెడ్పీటిసి చాడ సరిత, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపిటీసీ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గోవింద సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి





**నవతెలంగాణ-నయీంనగర్**

నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నాయిని ముఖ్యఅతిథిగా హాజరై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధి లోని పలు డివిజన్లకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వ పథకాలకోసం ఎవరూ కూడా దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే లబ్దిదారులు తమకుగాని, అధికారులకు గాని తెలియజేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి రాబోయేరోజుల్లో జిల్లాను హైదరాబాద్ కు ధీటుగా అభివద్ధి చేసేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. ఇందుకు అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల వరకు ఎన్నికల కోడ్ ఉండడంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్దిదారులకు అందలేదని, ఎన్నికల కోడ్ ముగియడంతో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి మైనారిటీ, బీసీ వెల్ఫేర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పశ్చిమ నియోజకవర్గ అభివద్ధిపై అధికారులు దృష్టిసారిస్తారని పేర్కొన్నారు. కొన్ని నెలల్లోనే పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయని, అన్ని కార్యక్రమాలు ఆ లోగా పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 220 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌లు రూ.2కోట్ల 20 లక్షల 25వేల 520ల చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ, కాజీపేట మండలాల తహశీల్దార్లు విజయ్ కుమార్, భావ్ సింగ్, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ (శ్రీమాన్), తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.58 ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

- సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

జీవో నెం.58 ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాదె ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతల సమక్షంలో పలివేల్పుల గ్రామంలోని సీపీఎం (ఎంఎల్) రెబల్ పార్టీ నుండి 100 కుటుంబాలు సిపిఎంలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ బొట్లచక్రపాణి మాట్లాడుతూ 58 జీవో ప్రకారం పట్టాలివ్వాలన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ప్రభుత్వం గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు, కరెంటు మీటర్లు ఇచ్చి డ్రైనేజీలు నిర్మించాలన్నారు. గహలక్ష్మి కింద పట్టాలు రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మందు సుచందర్, వేలు రజత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎస్ఎఫ్ఐ చేయూత



**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని పెద్దగోడ పాక గ్రామానికి చెందిన కోగిల ప్రమీల అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలిఘటించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణిగుంట్ల శశాంక్, మంద సాంబయ్య, గోవిందు, వెంకటేష్, పవన్ పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్ఎంపీల చేయూత

**నడికుడ :** మండలంలోని రాయపర్తికి చెందిన మార్త రాజయ్య మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పాశికంటి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మార్త సురేష్‌కు యూనియన్ మండల కమిటీ తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఓరుగంటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, మామిడాల వెంకట్రాజం, మాచ బోయిన రామస్వామి, బాణాల వీరస్వామి, వంగర రమేష్, వంగర రాజు, చేపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఐనవోలు :** కొండపర్తి గ్రామానికి చెందిన బొక్కల ఉప్పలమ్మ మృతి చెందగా అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాజమణిబెన్సన్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్కల నారాయణ, కట్కూరి మాణిక్యం, ఫౌండేషన్ సభ్యులు, ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్స్ మందస్వామి, బైరపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల సేవలు కీలకం



**నవతెలంగాణ-శాయంపేట**

గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపీలు అందిస్తున్న వైద్య సేవలే కీలక మని డాక్టర్ పధ్వీరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల కు మంగళవారం పరకాల పట్టణంలోని ఉమాదేవి మల్టీస్పెషాల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలోసీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ పృథ్వీరాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రాహుల్యరెడ్డి, కర్రు సంపత్, కానుగుల నాగరాజు, అని ల్, జయపాల్ రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, హింగే భాస్కర్, రంగు శ్రీధర్ పాల్గొన్నారు.

## రేవూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-దామెర**

పరకాల ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన రే వూరి ప్రకాష్‌రెడ్డిని మం డల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఒగ్లాపూర్ కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధు లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ అధ్యక్షుడు రాసమల్ల కిరణ్, ఎంపీటీసీ శ్రీలత, రాధాకష్ణ, దామెర శంకర్, కిన్నెర కోటి, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేజీకేఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-కాజీపేట**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం కాజీపేట నందు నిర్వహించి న సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు డాక్టర్ తిరుపతి గౌడ్, మోడం రాజేందర్ గౌడ్, మోటపోతుల రవీందర్, ఉపాధ్యక్షులు బుర్ర సుధాకర్, జనగాం బిక్షపతి, కోతి సాంబరాజు, మార్క జితేందర్, బత్తిని నాగరాజు, చింతరాజు, కార్యదర్శులుగా వల్లాలగంగాధర్, మాచర్ల సదానందం, మారబోయిన రాజు, మోటపోతుల రాజు, మార్క బిక్షపతి, అర్వపల్లి సామ్రాజ్యం, కార్యవర్గ సభ్యులు బత్తిని ప్రభాకర్, గంగాపురం వేణు, జనగాని శ్రీనివాస్, బండి రంజిత్, పంజాల పరమేష్, మంద రమేష్, మోడం నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మార్క అశోక్, జనగాని లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి మల్లయ్య, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



**నవతెలంగాణ-డెస్క్**

పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 100 పడకల నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను అధికారులతో పరిశీలించి సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పనులు పూర్తి కాకపోవడం అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర నిధులు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రుల భవనాలపై వెచ్చించకపోవడం, వచ్చిన నిధులను వివిధ శాఖలకు తరలించి అభివృద్ధి పనులు కుంటుపడేలా చేయడం దారుణమైన పరిస్థితి అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశంలో 100 పడకల ఆసుపత్రి భవనం పూర్తయ్యేలా నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా భాగస్వాములై ప్రజలకు సేవ చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కటుకూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, హరి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, రూపాచందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలం తోపాటు పట్టణకేంద్రంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధిలో ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి అధికారి విధిగా విధులు నిర్వర్తించేలా, ప్రజల పట్ల బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించేలా ఉండాలన్నారు. విధులపట్ల అలసత్వం వహించిన, ప్రజలకు అందుబాటులో ఉండి వారి పనులను చేయకపోయినా తీవ్రపరిణామాలు తప్పవన్నారు. నిరుపేదల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే ఆరుగ్యారెంటీ పథకాలను విధిగా తప్పకుండా అమలయ్యేలా అధికారుల బాధ్యత స్పష్టంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, మున్సిపాలిటీ, ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు ఎల్లవేళలా సమయానికి ఆఫీసులో అందుబాటులో ఉండి విధులు నిర్వర్తిస్తూ ప్రజాసేవలో నిమగ్నం కావాలన్నారు. అదేవిధంగా రైతులకు, యువతకు, మహిళల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను స్వేచ్ఛగా అమలు చేయాలన్నారు.

## రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు : సీఐ



**నవతెలంగాణ-ఆత్మకూరు**

రోడ్డు మీద ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతారని ఆత్మకూర్ సీఐ రవిరాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటల కోతలు మొదలయ్యాయని రైతులు వరి ధాన్యం, మక్కలు రోడ్డుపై ఆరబోయకుడదని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకోవాలన్నారు. పంటలను రోడ్డుపై ఆర పెట్టడంతో గతంలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఈ సమాచారాన్ని ప్రతీ గ్రామంలో సర్పంచ్‌లు చాటింపు వేసి రైతు లకు అవగహన కల్పించాలని కోరారు. కాదనిరోడ్డుపై ధాన్యాన్ని ఆరబోస్తే జరిగే ఘటనలకు రైతులే బాధ్యులవుతారని చట్టం తనపని తాను చేసుకువెళతుందన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి




**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ప్రతీ విద్యార్థి తమ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేయూ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గాదే సమ్మయ్య పేర్కొన్నారు. కేయూ క్యాంపస్ లోని ఫార్మసి కళాశాలలో ఎన్ఎస్ఎస్ మంగళవారం కార్యక్రమాన్ని ప్రొఫెసర్ సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బోధన అంశాలతో పాటు సామాజిక దక్పథం అలవర్చుకొని సమాజసేవ కొరకు పాటుపడాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే వ్యక్తులుగా తమ కార్యాచరణను సిద్ధం చేసుకుని ఇతరులకు ఆదర్శంగా అభివృద్ధి చెందాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ శశిధర్, డాక్టర్ సుజాత, మాధురి, ప్రియాంక, అనూష, కావ్య శ్రీ, చంద్రిక, లక్ష్మీ, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు అండగా నిలుస్తా : ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి






**నవతెలంగాణ-కాజీపేట**

తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి స్తూ విశ్రాంత ఉద్యోగులకు అండగా నిలుస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాయిని రాజేందర్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా ఆ యనను కాజీపేట రైల్వే విశ్రాంత పింఛను సంఘం సభ్యులు మంగళవా రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి,రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సంగమయ్య, కార్యదర్శి కె.వి.రావు, కోశాధికారికె.ఐల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య,ఉపాధ్యక్షుడు రాములు, ఐల్లయ్య వెంకటేశ్వరులు, సంయుక్త కార్యదర్శి ఎండీ.జహంగీర్, సురేందర్‌నాథ్, అఫ్జల్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### నాయినిని కలిసిన అంగన్వాడీ టీచర్లు

**సుబేదారి :** మంగళవారం హనుమకొండలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని అంగన్వాడీ టీచర్లు మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్ఛం అందించారు.

## ధర్మసమాజ్ పార్టీ వార్షికోత్సవ సంబరాలు



**నవతెలంగాణ-శాయంపేట**

డాక్టర్ విషారదన్‌మహారాజ్ చేపట్టిన స్వరాజ్య పాదయాత్ర శాయంపేట మండల కేంద్రంలో గత ఏడాది డిసెంబర్ 12న చేపట్టిన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శిలాఫలకం వద్ద డిఎస్పి నాయకులు పూలు సమర్పించి మొదటి వార్షికోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ నాయకులు మల్యాల అమరేందర్, మండల నాయకులు మధు, దేవేందర్,పవన్, ప్రశాంత్, సతీష్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర తెలంగాణ గడ్డమీద 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లు ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగిస్తూ 33 జిల్లాలు, 300 మండలాలు, 3000 గ్రామాల మీదుగా కొనసాగిందని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే పాదయాత్ర శాయంపేట మండల కేంద్రంలో కొనసాగిందని దా నిని గుర్తు చేసుకుంటూ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు.

## హామీల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



**నవతెలంగాణ-హన్మకొండ**

ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు అవసరమైన కార్యాచరణ ప్రారంభించాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తిచేశారు. పంటపెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల ఖాతాలో వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం స్వాగతించదగిన విషయం అన్నారు. వ్యవసాయకార్మిక కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తామని చేసిన వాగ్దానం అమలు కోసం వ్యవసాయ కార్మికులు ఎంతోనమ్మకంతో ఎదురుచూస్తున్నారన్నారు . ఇల్లులేని నిరుపేదలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో, అనేక కేంద్రాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారందరికీ పట్టాలు ఇచ్చి పక్కా గహాలు నిర్మించుకునేందుకు రూ.6 లక్షల ఆర్థికసహాయం అందించాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి 125 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు 150 రోజుల పని కలిగించాలని , కనీస కూలీ రేటు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, జాబ్ కార్డులు లేని వారందరికీ వెంటనే ఇచ్చేఏర్పాటు చేసి పనులు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లసమస్యలు పరిష్కరించాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2500లు ఆర్థిక సహాయం అందించాలని, 57 ఏళ్లు నిండిన అర్హత గల వారందరికీ నెలకు రూ.4వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు చౌక ధరలకు ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా సరఫరా చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

**నవతెలంగాణ-ఆత్మకూరు**

అవినీతికి కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం ఆత్మకూరు బీజేపీ మండల కమిటీ అధ్వర్యంలో శ్రేణులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ ఒక ఎంపీ ఇంట్లో వందల కోట్ల అక్రమ డబ్బులు నిలువ ఉన్నాయంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విచ్చలవిడిగా ఖర్చు పెట్టి గెలవాలని చూస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ముత్యాల శ్రీనివాస్, ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, ఎదులాపురం శ్రవణ్ కుమార్, సముద్రాల రవి, మానగని శంకర్, అమరెశ్వరరావు, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, గట్టు వేణు పూజారి రవి, సాయికష్ణ, వేములపల్లి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
# జనగామ
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

జిల్లాలోని గ్రామపంచాయతీలలో, పట్టణాలలో జరుగుతున్న పచ్చదనం, పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేసి సేకరణ, విద్యుత్, తాగునీరు సరఫరాల్లో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, జనగామ పట్టణ మున్సిపల్ అధికారులతో గ్రామాలలో, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పరిశుభ్రత, తాగునీరు, తదితర పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలిగినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అదన కలెక్టర్ సుహాసిని, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు : కలెక్టర్



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్పించిన మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులో ప్రయాణిస్తున్న మహిళల ప్రయాణ సౌకర్యాల గురించి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళా ప్రయాణికులతో మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. కండక్టర్‌లతో మాట్లాడుతూ మహిళాప్రయాణికులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం సాగించేందుకు వారికి సహకరించాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 52,000 మంది మహిళా ప్రయాణికులు మహిళ మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణాలు సాగించారని, ఈ పథకం ద్వారా మహిళలు ప్రయాణించేందుకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆయన వెంట డిపో మేనేజర్ జోష్నా, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కడియంను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండల కేంద్రంలోని గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన లింగాలగణపురం బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కలిసిన వారిలో గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు తిరుమల్లయ్య,నాయకులు లక్ష్మీనారాయణ,వీరయ్య, రాజయ్య, నాగరాజు, రాజు, చంద్రయ్య, జానీమియా, శ్రీనివాస్, సోక్కమ్మ పాల్గొన్నారు.



## జీడికల్ దేవాలయం హుండీ లెక్కింపు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయాంభూగా వేలసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు చేపట్టినట్లు ఈఓ శేషు భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుండీ లెక్కింపు ద్వారా 2,33,750 రూపాయలు ఆదాయం వచ్చిందని ఇట్టి ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. మహబూబాబాద్ నుండి శ్రీ వెంకటేశ్వర సేవ సమితి సభ్యులు 15 మంది లెక్కింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ సుమతి, జూనియర్ అసిస్టెంట్ రాములు, రికార్డు అసిస్టెంట్ భరత్, మోహన్, మల్లేశం, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన : ఎంపీపీ

**నవతెలంగాణ-గంగారం**

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్కను గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) సువర్ణపాక సరోజన జగ్గారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సువర్ణపాక జగ్గారావు, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు ధనసరి కృష్ణమూర్తి, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు సువర్ణపాక దీపక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- ఫిర్యాదు చేసిన తాళ్లఊకల్ గ్రామస్తులు

**నవతెలంగాణ-మరిపెడ**

మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో మైసమ్మ చెరువును కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన యువకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న మైసమ్మకుంటను బై నెంబర్లు వేసుకొని మా గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు బోలగాని శ్రీనివాస్ అక్రమ దందాలకు పాల్పడుతున్నారని వారుఆరోపించారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వారే సర్పంచ్ పదవిని అడ్డం పెట్టుకొని చెరువులు కబ్జా చేసి సూర్యాపేటకు చెందిన వారికి అమ్మకానికి బేరం పెట్టినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో మేము జిల్లా స్థాయి అధికారులకు, సంబంధిత శాఖకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా వచ్చి చూసి వెళ్లారు. ఏలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి మైసమ్మ చెరువును కబ్జా చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల గ్రామ ప్రజల సహకారంతో మైసమ్మ చెరువు రక్షణ కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీను, కారింగుల లింగస్వామి, తప్పెట్ల వెంకన్న, మట్టి మురళి,తప్పెట్ల సురేందర్, సురేష్, సీమ, బచ్చు నరేందర్, తప్పెట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో డోర్లు, కిటికీలు ధ్వంసం

**నవతెలంగాణ-ఇనుగుర్తి**

మండలంలోని మీట్యా తండా గ్రామంలో ఉన్న స్మశాన వాటికలో నిర్మించిన ప్రత్యేక గదుల నిర్మాణానికి సంబంధించిన తలుపులు, కిటికీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని సర్పంచ్ బానోత్‌నరేష్, పంచాయితీ కార్యదర్శి జి.లలిత ఒక ప్రకటనలో తెలిపారు గతంలో కూడా నర్సరీ చుట్టూ ఫెన్సింగ్ దొంగిలించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# ప్రజల కలలు సాకారం చేసేది కాంగ్రెస్ పార్టీనే..!

- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో బలమైన నమ్మకం
- కడియం మాటలు హాస్యాస్పదం
- నామినేటెడ్ల తొలగింపు కడియంకు తెల్వదా..?
- జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్,

కాంగ్రెస్ నాయకులు మారపాక రవి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

తెలంగాణ యావత్తూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కలలు సాకారం చేసేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ నాయకులు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు.కాంగ్రెస్ గెలుపు, నూతన పాలకవర్గం సుభిక్షంగా పాలన సాగించాలని, సురక్షితమైన పరిపాలన అందించేందుకు శక్తియుక్తులు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ మండలాధ్యక్షులు గడ్డమీది సురేష్ కుమార్ ఆధ్వర్యంలో చిల్పూర్ బుగులు వెంకన్న ఆలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొద్దిలోనే ప్రభుత్వం అధికారం కోల్పోతుందని, వివేకవంతులు, రాజకీయ అనుభవం కలిగిన నాయకులు విమర్శించడం అవివేకమని, పేదల పార్టీగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బలమైన నమ్మకంతో ఉన్నారని, ఐదేళ్ల పక్కాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పకడ్బందీగా పనిచేసి తెలంగాణ యావత్తు పేదరికాన్ని నలుమూలల తరిమికొట్టి, ప్రతీ పేద కుటుంబాన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయంగా నిలిపి, సమ సమాజంలో సమాన స్థాయికి తీసుకొచ్చే ప్రభుత్వంగా గొప్ప పేరు తెచ్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాఆశీర్వాదంతో గెలిచిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ పాలకులు ఎందుకు భయాందోనలతో ఉన్నారో అర్థం కావడంలేదని, ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమం ధ్యేయంగా, ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రెండింటినీ చేసిందని, మరో నాలుగు గ్యారెంటీలు త్వరితగతిన అమలు చేయబోతున్నదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి ఎంతో రాజకీయ అనుభవం కలిగిన నాయకులని, నామినేటెడ్ పదవులు అధికార పార్టీ రద్దు చేసిన సంగతి మరచి మాట్లాడారని, చిల్పూర్ పాలక మండలి ప్రభుత్వ జీఓ నిబంధన కాదని, నామినేటెడ్ పరిధిలోని చైర్మన్ పదవి కూడా ముగిసినా, చైర్మన్ సమక్షంలో ఇటీవల మంజూరైన రూ.



10కోట్ల అభివృద్ధి చేస్తామనడం హాస్యాస్పదమని, నామినేటెడ్ పదవుల రద్దు అనుభవజ్ఞుడైన కడియంకు తెలియదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర నాయకత్వంలో కొత్తగా టెండర్లు పిలిచి ఆలయ పనులు జరిపిస్తామన్నారు. ఏదేమైనా అధికారం దాహంతో కాకుండా, నిజాలు మాట్లాడాలని, కమ్యూనిస్టులు రాజకీయ చైతన్యం పరిజ్ఞానం చెందిన ఈప్రాంతంలో ప్రజలు భయ భ్రాంతులకు గురికారని, పక్కా పకడ్బందీగా ఇందిర నాయకత్వంలో మండలాధ్యక్షులు, పార్టీ శ్రేణుల అండదండలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిన సింగపురం ఇందిరకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తే, నియోజకవర్గం సంక్షేమంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, యాదగిరి,మాజీ జెడ్పీటీసీ గుర్రం యాదగిరి,బొందయ్య, దేవి తిరుపతి రెడ్డి, జక్కుల రాజయ్య, మల్లికార్జున్, తౌటి సునీల్, పుట్ట కిరణ్ రెడ్డి, మహేందర్, దేవేందర్, రమేష్ పాల్గొన్నారు.

# ఇక 'పల్లెపోరు'..!




- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు
- ఫిబ్రవరి 1తో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం
- సర్పంచ్ వార్డు సభ్యుల రిజర్వేషన్ సమాచారం కోరిన ఎన్నికల సంఘం




**నవతెలంగాణ-తొర్రూరు**

అసెంబ్లీ ఎన్నికల లొల్లి ముగిసిందో లేదో పల్లె పంచాయతీ వంతు వచ్చింది. ఎన్నికలకు సంబంధించిన కసరత్తు షురూ అయింది. పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగియనుండడంతో జనవరిలోనే ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. అసెంబ్లీ హోరు ముగిసిన నేపథ్యంలో మరో ఎన్నికల పోరుకు తెరలేవనుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లకు సంబంధించిన వివరాల కోసంనివేదికలో పంపాలని ఆదేశాలు జారీ చేసింది. తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 178 గ్రామపంచాయతీలు, 1349 వార్డులు, 1570 పోలింగ్ కేంద్రాలు, 2,19,534 మంది ఓటర్లు ఉన్నారు. పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ ఉండేలాగా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ సారి ఎన్నికలు పాత రిజర్వేషన్‌తోనే నిర్వహించే అవకాశం ఉంది.ప్రతీ 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి, 200 నుంచి 400 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 41 నుంచి 650 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలని సూచించారు.ఈనెలాఖరులోపు పోలింగ్ అధికారులు, సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

**మరోసారి వేడెక్కనున్న రాజకీయాలు...**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రెండు నెలలుగా పల్లెల్లో రాజకీయాలు గరంగరంగా నడిచాయి. ఆయా రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించాయి. ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో గ్రామస్థాయి నేతలు ఇప్పుడిప్పుడే ఎవరి పనుల్లో వారు బిజీ అవుతున్నారు.అంతలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణ అధికారులు కసరత్తు చేస్తుండడంతో మరోమారు పల్లెల్లోరాజకీయాలు వేడెక్కనున్నాయి. ఈసారి రాజకీయ పరిస్థితులు మారాయి. అన్నిచోట్ల మూడు ప్రధాన పార్టీలకు బలమైన నేతలు తయారయ్యారు. ఈ నేపథ్యంలో అంతటా తీవ్రమైన పోటీ ఉండే అవకాశం ఉంది.

**అడ్డగోలుగా పెరగనున్న ఖర్చు...**

ఈ సారి పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా పోటీ చేయడానికి చాలామంది ఉత్సాహంగా ఉన్నారు. వివిధ వ్యాపారాల్లో డబ్బులు సంపాదించిన వారు హోదా కోసం పంచాయతీ బరిలో దిగేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. ఇందుకోసం పట్టణాల్లో స్థిరపడిన వారు సైతం పల్లెల్లో ఓట్లు నమోదు చేసుకుం టున్నారు. హోదా కోసం ఎంత ఖర్చైనా సరే పెట్టేందుకు చాలా చోట్ల నేతలు సిద్ధంగాఉన్నారు. దీంతో పోటీ తీవ్రంగా ఉండి ఎన్నికల ఖర్చు అడ్డగోలుగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐదేళ్లలో చాలా గ్రామాల్లో సర్పంచులకు నిధులు లేక చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే ప్రధాన రోడ్ల పక్కన గ్రామాలు, పట్టణాలు మండల కేంద్రాలకు చుట్టుపక్కల గ్రామాల్లో భూముల ధరలు పెరగడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెద్ద ఎత్తున జరగడం కొందరు సర్పంచులకు కలిసి వచ్చింది. అలాంటి గ్రామాల్లో పోటీ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

## పొంతన లేని సమాధానాలు..?

- చర్చనీయాంశంగా మారిన 'నవతెలంగాణ' కథనం

**నవతెలంగాణ-పాలకుర్తి**

ఎమ్మెల్యే పర్యటనకు ఆలయ ఈవో హాజరు కాకపోవడంతో పొంతనలేని సమాధానాలు వెల్లువెత్తుచున్నాయి. ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆలయ సందర్శనలో భాగంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఆలయ ఈవో స్వాగతం పలికేందుకు అందుబాటులో లేకపోవడంతో మంగళవారం **'నవతెలంగాణ'**లో ప్రచురితమైన ఎమ్మెల్యే పర్యటనకు అందుబాటులో లేని ఆలయ ఈవో కథనం మండలంలో,రాజకీయ నాయకుల్లో,ఆలయ ఉద్యోగుల్లో,సిబ్బందిలో చర్చనీ యాంశంగా మారింది. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా గైరాజరైన ఆలయ ఈవో పొంతన లేని సమాధానాలతో దాటవేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఎన్నికల విధుల్లో ఉన్నారని, పెళ్లిరోజని, ఆదివారమని దాటవేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తప్పును కప్పిపుచ్చుకునేందుకు అనేక మార్గాలు వెతుకుచున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా గైరాజరైన ఈవో పై చర్యలు తీసుకునేందుకు కసరత్తులు జరుగుతున్నట్టు సమాచారం.



## బాధిత కుటుంబాలకు కడియం పరామర్శ

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

మండలంలోని ఇప్పగూడెంలో మర్రి వెంకటయ్య, స్టేషన్‌ఘనపూర్‌లో అమరాజి బుచ్చయ్య, మునిగెల స్వామి మరణించగా మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, నీల గట్టయ్య, పల్లె రవి, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, మునిగెల వెంకన్న, పట్టణ అధ్యక్షులు మునిగాల రాజు, పెసరు సారయ్య, తిరుమల రాజు, బూర్ల శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-పాలకుర్తి**

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో పాటు పెద్ద తండా బి ఉపసర్పంచ్ నునావత్ హరిలాల్ నాయక్‌లు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.

## విద్యార్థుల ప్రగతిని మెరుగుపర్చాలి : కోర్స్ డైరెక్టర్ రామచంద్రు

**నవతెలంగాణ-మరిపెడ**

విద్యార్థుల ప్రగతిని మెరుగుపరిచే విధంగా శిక్షణ ఉండాలని ఆంగ్ల బోధన కోర్స్ డైరెక్టర్ రామచంద్రు అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం పాఠశాలలో నరసింహులపేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాల్లో పనిచేస్తున్న ఆంగ్ల బోధన ఉపాధ్యాయులకు ఉన్నతి లక్ష్య కార్యక్రమానికి సంబంధించిన సమావేశం కోర్స్ డైరెక్టర్ అండ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామచంద్రు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా సతీష్ రెడ్డి వ్యవహరించగా, మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతి విధానంలో 6 నుండి 9 తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఏలాంటి సోపానాలు పాటిస్తూ విద్యార్థుల యొక్క ప్రగతిని మెరుగుపరచాలో రిసోర్స్ పర్సన్ వివరించి, ఉపాధ్యాయులను గ్రూపులుగా విభజించి కృత్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జానకి రాములు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పోస్టల్ ఉద్యోగుల పని వేళలు 8 గంటలు నిర్ణయించాలి

- పోస్టల్ సిబ్బంది సమ్మె

**నవతెలంగాణ-గార్ల**

పోస్టల్ ఉద్యోగుల పని వేళలను 8 గంటలకు నిర్ణయించాలని పోస్టుల ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్‌లు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్, ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట మంగళవారం తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిఎస్‌ల డిమాండ్‌లో భాగంగా పెన్షన్‌తో పాటు అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, టిఆర్సీఏ రేషనల్ ఫిక్సేషన్ సహా కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని,రెగ్యులర్ ఎంప్లాయిస్‌కు ఇచ్చినట్లు వెయిటేజీ, ఇంక్రిమెంట్స్ సీనియర్స్‌కు ఇవ్వాలనీ, 12, 24, 36 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ 5 లక్షల పెంచాలని, డిపార్ట్‌మెంట్ స్టాఫ్‌తో సమానంగా జీడీఎస్‌లకు గ్రాట్యూవిటీ పెంచి, పెయిడ్ లీవ్స్ 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలని, జీడీఎస్ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఆర్‌ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్ టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్ బ్యాండ్ నెట్ వర్క్‌లు బ్రాంచ్ పోస్టాఫీసులకు ఇవ్వాలని తదితర డిమాండ్‌లకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని లేని యెడల నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమ్మెలో తపాల ఉద్యోగులు జమీల, అరుణ్ కుమార్, సురేష్, నవీన్, బాలరాజు, మణికంఠ, ప్రకాష్, మహేష్, రేణుక, అనూష, కవిత, వేణు, ముజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

- జనవరిలో హాస్టల్ ప్రారంభానికి సన్నహాలు

**నవతెలంగాణ-మరిపెడ**

మోడల్ స్కూల్ ఆవరణంలో నిర్మించిన బాలికల హాస్టల్ భవనంను జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశాల మేరకు అధికారులు సందర్శించినట్లు తెలిసింది. అసంపూర్తిగా నిర్మించిన భవనంలో బాలికలకు సౌకర్యాలు కల్పించలేమన్నారు. హాస్టల్‌ను త్వరగా ప్రారంభించాలని జిల్లా అధికారులు ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలోనే అధికారుల పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. వాస్తవానికి వంద మందికి తగ్గకుండా బాలికలకు వసతి కల్పించాల్సి ఉండగా కేవలం 40 మందితో హాస్టల్ ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరిలో ప్రారంభించుకోవడానికి సన్నాహాలు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు అందినట్లు వారు తెలిపారు. ఈ పరిశీలనలో ఈఈ నరేందర్, డీఈ అరుణ్, డివో రామారావు, ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమణి, కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్, మోడల్ హాస్టల్ ఇన్చార్జి సిల్లారి మాధవి, మోడల్ స్కూల్ చైర్మన్ గండి విష్ణు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## మా పొట్ట కొడుతున్న కాంగ్రెస్ డౌన్.. డౌన్..



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మా పొట్టను కొడుతున్న కాంగ్రెస్ డౌన్... డౌన్... అంటూ బచ్చన్నపేట చౌరస్తాలో ఆటో యూనియన్ కార్మికులు ధర్నా చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆటో కార్మికులను పట్టించుకోకుండా మహాలక్ష్మి పేరుతో తమ జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ డౌన్... డౌన్... అని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ నిత్యం ఆటో నడిపితే గాని తమ కుటుంబం గడవదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో నడవకపోవడంతో కిస్తీ కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం తమకు నెలకు 50 వేల రూపాయలు భృతి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు సందెల లక్ష్మణ్, ఐలయ్య, కంటెం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిని కలిసిన సోషల్ మీడియా టీం



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యసశ్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ పెండ్యాల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల మార్క్ అభివృద్ధి జరుగుతుందని, సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు నక్క యక్కస్వామి, గంధం సతీష్, కొండ శ్రీను, కాసర్ల రవి కుమార్, ఎరుకల సమ్మయ్య గౌడ్, బండి రాజేంద్రప్రసాద్, బత్తుల వెంకన్న, గానుపాక ప్రదీప్, ఉబ్బని నవీన్, బత్తిని రోహిన్ కుమార్ గౌడ్, బొమ్మర చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పిట్టల నరేష్



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ ఆధ్వర్యంలో మప బూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్‌ను మంగళవారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కార్పోతుల నరేష్, ముప్పారం ఎంపీటీసీ కదిర జగన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్శనం వెంకన్న, సోషల్ మీడియా ఇన్చార్జ్ యకంభ్రం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దర్శనం మహేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు తాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### కాకిరాల ఎక్కడ ఉంటే...

# గెలుపు అక్కడే...

- పాలకుర్తిలో ఆయన అనుకున్న వారే ఎమ్మెల్యే..!

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కాకిరాల హరి ప్రసాదరావు ఎక్కడ ఉంటే అక్కడే గెలుపు అనే చర్చ పాలకుర్తి నియోజకవర్గం ప్రజల్లో చర్చ జోరుగా సాగుతోంది. గతంలో దుగ్యాల శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజు నుండి నేటి వరకు అతను ఎటు సపోర్ట్ చేస్తే అతనే ఎమ్మెల్యేగా గెలిచేలా చేస్తున్నారు. గతంలో 2004 సంవత్సరంలో దుగ్యాల శ్రీనివాసరావు టీఆర్ఎస్ నుండి నిలబడడంతో తనను 13 రోజుల్లోనే ఎమ్మెల్యేగా గెలిపించారు.తర్వాత నియోజకవర్గం పాలకుర్తిగా ఏర్పడడంతో టీఆర్ఎస్ నుండి డాక్టర్ సుధాకర్ రావు, టీడీపీ నుండి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ నుండి శ్రీనివాసరావు నిలబడడంతో కాకిరాల హరి ప్రసాదరావు ఎర్రబెల్లి దయాకర్ రావుకు సపోర్ట్ చేయడంతో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆనాటి నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ మూడు పర్యాయాలు గెలుపొందారు. కానీ మూడుసార్లు గెలిపించిన ఎర్రబెల్లి దయాకర్ రావు తనకు రాష్ట్ర స్థాయిలో ఎటువంటి పదవి ఇవ్వకపోగా జిల్లా స్థాయిలో డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా అవకాశం ఉన్నప్పటికీ ఇవ్వకుండా అడ్డుపడ్డాడని కోపంతో కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం 13 రోజుల్లోనే వారికి అండదండలుగా నిలబడి రాత్రింబవళ్లు కష్టపడి వారి గెలుపులు కృషి చేశాడని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. తనతో పాటుగా వివిధ మండలాలకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులను కాంగ్రెస్‌లోకి రప్పించి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేసి పాలకుర్తిలో రేవంత్ రెడ్డి సభ, తొర్రూర్‌లో ప్రియాంక గాంధీ సభలు విజయవంతం చేయడానికి నిరంతరం కృషి చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన కాకిరాల హరి ప్రసాదరావుకు ఎమ్మెల్సీగా అవకాశాలు ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.



## ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిని కలిసిన మిత్రులు

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను 1984-85 సంవత్సరానికి చెందిన 10వ తరగతి మిత్రులు సుమారు 200 మంది మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలుపు కృషి చేశామని, పాలకుర్తి నియోజకవర్గంలో ఓటమి ఎరగని నేతకు చుక్కలు చూపించి చిత్తు, చిత్తుగా ఓడించి భారీ మెజార్టీతో గెలిచి 40 ఏళ్ల చరిత్ర తిరగరాసిన ఘనత యశస్విని ఝాన్సీ రెడ్డికే దక్కిందన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి ఎర్రబెల్లి నయ వంచనకు గురవుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు,యువతకు చైతన్యవంతం చేసే దిశగా పని చేసి చూపుతారన్నారు. పదవి లేనప్పుడే ప్రజలకు సేవ చేసే తత్వం ఝాన్సీ రాజేందర్ రెడ్డి వంశంలోనే ఉందని అన్నారు. వీరిపై పాలకుర్తి ప్రజలు చూపించిన అభిమానం వెల కట్టలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాలి సోమయ్య, చిట్యాల వెంకన్న, నల్లపు హరీష్, వేణుమూగ చారి, కుశలవ్ రెడ్డి, నాగేంద్ర చారి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల ఆటల పోటీలను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం ప్రారంభించారు. అదనపు కలెక్టర్ క్యారం బోర్డ్ ఆటతోప్రారంభిస్తూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. క్యారం బోర్డ్ ఆటలో మొదటి స్థానంలో నిలిచిన డి.భాగ్య, వి.శైలు, సుదర్శన్, చెస్‌లో డి. భాగ్య, మాధురి, జావెలిన్ త్రోలో పి.మగువ, వి.రఘు, పి.నగేష్, సతీష్, షాట్‌పుట్‌లో చిర్రా సతీష్, డి.భాగ్య, బి.నరేష్, డి.విజయ్ కుమార్‌లు నిలువగా ట్రైసైకిల్ రేస్‌లో 125 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఇఓ రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ఆర్. వరలక్ష్మి, డిఎం అండ్ హెచ్ఓ అంబరీష డిఇఓ రామారావు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ అనీల్, జిల్లా పిడబ్ల్యుడి కమిటీ మెంబర్స్, ఎన్‌పిఆర్‌డి బాల కృష్ణ, ఎస్.కే. ఖాజా, టీఆర్ఎస్‌వీ వి.ఉపేందర్, సునీల్, రశీదా, సీడిపిఓ దెబోరా, వాహిని, పిఈటి అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ బీ. చంప్లా నాయక్, పద్మావతి, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, ఇమామ్, వీరభద్రం, ప్రవీణ్, వర్మ, రాజ కుమారి, అరుణ, శ్రీనివాసులు, భిక్షపతి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజల పక్షాన పని చేయాలి





- ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

ప్రజల పక్షాన పని చేయడమే నా లక్ష్యమని అందుకు అధికారులు కూడా ప్రజల కోసం పనిచేయటానికి సిద్ధపడాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో నూతన ఎమ్మెల్యేతో అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో పరిచయం చేసుకుంటూ ఎమ్మెల్యేకు పూలబొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానిస్తూ స్వీట్ పంపిణీ చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పరిపాలనలో నియంత పరిపాలన సాగిందని అధికారులకు ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్రం లేకుండా పాలన సాగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించి ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు అమలు చేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజల పక్షాన పోరాడుతున్న సందర్భంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాపై 8 తప్పుడు కేసులను పెట్టించారని ఆరోపించారు. నాకోసం పనిచేసిన కార్యకర్తలను సహకరించిన అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. అధికారులకు ప్రభుత్వం వారికి ఇచ్చిన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి డ్యూటీలో ఏలాంటి బంధుప్రీతి చూపకూడదన్నారు. కొన్ని సందర్భాల్లో మేము మిమ్మల్ని ఒత్తిడి చేసిన కానీ కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖలో ప్రమాదవశాత్తు జరుగుతున్న కొన్ని సంఘటన నియంత్రించాలని అధికారులకు సూచించారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు రహదారి వెంబడి ఉన్న పాత బావిలు, బొందలు, మూలమలుపు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత మండలాల వారీగా వివిధ శాఖలపై సమీక్షించుకొని ప్రజల కోసం పని చేయడానికి అధికారులు నాతో కలిసి ప్రయాణించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్, తహసీల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంపీడీవో దన్సింగ్, సహాయ ఉప కోశాధికారి నవీన్ కుమార్, సీడీపీఓ శిరీష, ఏపీఓ పూర్ణచందర్ రెడ్డి, ఏడిఏ లోకనాథ్ రెడ్డి, మిషన్ భగీరథ డీఈ అనుష, గ్రేడ్ డీఈ స్వామి, ఏడిఏ శోభన్ , పిఆర్ ఏఈ శ్రీనివాస్ నాయక్, హార్టికల్చర్ అధికారి అనిత శ్రీ, వెలుగు ఏపిఎం రాములు, ఏపీవో మంగమ్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు కోట వెంకట్ రెడ్డి, ఐలు మల్లు, రవి నాయక్, గుండగాని వేణు, కాలం రవీందర్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ రావు జాటోత్ రామచంద్రనాయక్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.కవిత, అధ్యాపకులు ఎజే.రామారావు, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నేతలు...

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్‌కు డోర్నకల్ నియోజకవర్గ సీపీఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో డాక్టర్ రామచంద్రనాయక్‌ను సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సివిల్ సప్లై, సిటీ హమాలీల హక్కుల రక్షణకై పాటుపడతానని, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరిస్తానని, సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న, మల్లెపాక వెంకన్న, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, వీరన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి : ఎమ్మెల్యే





నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు చేరువ చేసేందుకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందే విధంగా కృషి చేయాలని చెప్పారు. అయా ప్రభుత్వ శాఖల పనితీరును మెరుగుపరుచుకోని ప్రభుత్వ విధానాలను అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సంబంధిత శాఖ అధికారులు ఎంపీడీవో రవీందర్, కె.రామారావు, బి.పూల్ చందు, వసుంధర, సజన్ స్వరూప్, పంచాయతీ కార్యదర్శులు, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోరం కనకయ్య విజయ సాధించి మొట్టమొదటి సారిగా గార్లకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఉద్యమకారుల ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసిందని పదేండ్ల నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో కచ్చితంగా అమలు చేసేందుకు సియం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడని ఇప్పటికే రెండు గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందని ఇందిరమ్మ రాజ్య స్థాపిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను గజామాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీలు మాళోత్ వెంకట్ లాల్, బట్టు నాగరాజు, నాయకులు గుండా వెంకటరెడ్డి, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, బానోత్ రవి, జి.శ్రీను, బి.నాగేశ్వరరావు, యం.సైదయ్య, జి.హరి కిషన్, పి.రామారావు, జె.రమేష్, యాకూబ్ పాషనాగరాజు, రాజశేఖర్, సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-మహబూబాబాద్

నూతనంగా ఎంపిక కాబడిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం గెజిటెడ్ హెడ్మాస్టర్ సంఘం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ కమిటీ నాయకులు, పార్నంది రామయ్య మాట్లాడారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలు, ముఖ్యంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో జీవో నెంబర్ రెండును 'ఆడక్యసి' రద్దు చేయాలని, జీవో నెంబర్ 342 అమలులో ఉన్న ఆటంకాలు తొలగించాలని,స్పెషల్ డీఎస్సీ 2002 ద్వారా ఎంపిక కాపాడిన ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే తమ సమసస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చి రామ్ నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, సంఘం రాష్ట్ర నాయకులు బానోతు కిషన్ నాయక్, జిల్లా నాయకులు గూగులోత్ దేవ సింగ్, మద్దెల వీరస్వామి, గుగులోత్ లాలు నాయక్, రాము నాయక్, వట్టం శంకర్, బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

కస్తూర్బా పాఠశాలలో అసంపూర్తి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈ నరేందర్ రెడ్డి, డీఈ అరుణ్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కొనసాగుతున్న పలు రకాల సివిల్ పనులను జీఈసీఓ విజయ కుమారితో కలిసి ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారు. పనుల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికలకు అసౌకర్యం కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం ప్రారంభించిన కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పలు రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అధికారుల సూచనల మేరకు సమస్యలు గుర్తించి తగు పనులు సకాలంలో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జీఈసీఓ విజయ కుమారి మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతోపాటు వృత్తి విద్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యోగా, క్రీడా శిక్షణతో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి. శైలజ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## యశస్విని రెడ్డి గెలుపులో కార్యకర్తలే కీలకం : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గెలుపులో కార్యకర్తలే కీలకంగా వ్యవహరించారని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నవంగర గ్రామానికి చెందిన అనపురం మంజునాథ్ ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆమె మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యశస్విని రెడ్డి గెలుపు కార్యకర్తలకే అంకితం చేశారు. వారు గత పదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

తమ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీఇచ్చారు. మృతుడి కుటుం బానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. నియోజకవర్గ ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని పేర్కొన్నారు. ఆమె వెంట పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నవతెలంగాణ-మంగపేట**

తెలంగాణ పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి సీతక్కను మంగళవారం ఆమె నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సీతక్క ములుగు నియోజకవర్గం నుండి ముచ్చటగా మూడు సార్లు గెలుపొంది మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా సీతక్కకు అభినందనలు తెలపడంతో పాటు మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సీతక్క దష్టికి తీసుకువెళ్లగా సాను కూలంగా స్పందించిన సీతక్క త్వరలోనే సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివద్ధిలో ముందు వరసలో నిలుపనున్నట్లు తెలిపారని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగర్ల రాజారత్నం, గడ్డం శ్రీహరి, గంగర్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## మాజి సీఎం కేసీఆర్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**నవతెలంగాణ-మహాదేవపూర్**

మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో మాజీ సీఎం కేసీఆర్‌ను మంగళవారం ఆయన పరామర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో కలిసి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితులను యశోద ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తా

- మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తా..
- క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు
- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
- ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తా
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**నవతెలంగాణ-భూపాలపల్లి**

నియోజకవర్గంలో పోడు భూములు సాగుచేసుకుంటున్న రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరించి, అటవీ గ్రామాలన్నింటికీ మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటుకు కషి చేస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దీక్షకుంట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, చికెన్‌పల్లి, రాంపూర్, కమలాపూర్, ఆముదాలపల్లి గ్రామాలల్లో కార్యకర్తలు ఉదయం నుండి సాయంత్రం వరకు కతజ్ఞత సభ లను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన కతజ్ఞత సభ లల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గంలో పోడు భూములు సాగుచేసుకుంటున్న రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరించి, అటవీ గ్రామాలన్నింటికీ మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటుకు కషి చేస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు భూపాలపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి, ప్రతీ బుధవారం అందుబాటులో ఉండి, సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు. ఎన్నికల్లో నాకు ఓటేసి అత్యధిక మెజారిటీ గెలిపించి అసెంబ్లీకి పంపించిన అందరికీ నా జీవితంలో రుణపడి ఉంటా నని అన్నారు. ఈ కృతజ్ఞత సభలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నర్సింహా రెడ్డి, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధుతోపాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడారంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్
- వివిధ శాఖ అధికారులతో మేడారంలో సమీక్ష
- మేడారంలో అభివృద్ధి పనులపై విస్తృత పర్యటన



**నవతెలంగాణ -తాడ్వాయి**

వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఏటూర్ నాగారం ఐటిడి పిఒ అంకిత్ అన్నారు. మంగళవారం మేడారం లో గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, గిరిజన సంక్షేమం, దేవదాయ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులతో చైత్ర స్థాయిలో పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి పాదించిన పనుల వివరాలు, జాతర సమయంలో వినియోగానికి గోడౌన్లలో లభించే మెటీరియల్, సిబ్బంది సేవలు తదితర వాటి గురించి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. వచ్చే వారం పంచాయితీ రాజ్ , గ్రామీణా భివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో సహా) స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సమీక్షా సమా వేశం ఉంటుందని, సంబంధిత శాఖల వారీగా అధికారులు ప్రస్తుతమున్న వివరా లను మెటీరియల్‌తో, ఇప్పుడు అందుబాటులో ఉన్న మెటీరియల్, అవసరమైన వివరాలతో ఇప్పుడు ప్రతిపాదిత పనుల వివరాలతో హాజరుకావాలని కోరారు. అనంతరం మేడారంలోని చిలుకలగుట్ట, జంపన్నవాగు ఏరియా, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఇప్పుడు ప్రతిపాదిత పనుల శాశ్వత, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, కుళాయిల బ్యాటరీ ఆఫ్ టాప్ పనులను పరిశీలించారు. భావులు, దుస్తులు మార్చుకునే గదులు, లైటింగ్ ఏర్పాట్లు, క్యూ-లైన్ల ఏర్పాటు తదితర పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులందరినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సి మల్లేష్, ఏపీవో వసంతరావు, ఐటీడీఏ ఈఈ ఏ హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సుభాష్, ఎన్పీడీసీఎల్ డిఇ ములుగు పులుసం నాగేశ్వరరావు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఐటిడిఏఎస్ఓ రాజ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకట సతీష్, ఐ బి డీఇ ఎగ్గడి సదయ్య, వివిధ శాఖల అధికారులు పూజారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీఎస్ పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సందర్శన

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలను మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సోమారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్నం ఒంటిగంట 20 నిమిషాలు ఉండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎఫ్ ఎల్ ఎన్ తొలి మెట్టుకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ప్రగతి నమోదు రిజిస్టర్‌లను పరిశీలించారు. అంతేకాక ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి గణితము నాలుగో తరగతి గణితం ఐదవ తరగతి తెలుగు బోధన అభ్యాసములను పరిశీలించారు. విద్యార్థులు ఉపయోగించిన టి ఎల్ ఎం విద్యార్థుల ప్రతిస్పందనలను ఆయా తరగతి గదులకు సంబంధించిన వర్క్ బుక్స్ ను పరిశీలించారు.



## సింగరేణి ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు

**నవతెలంగాణ -కోల్‌బెల్ట్**

సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో మంగళవారం దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ వికలాంగుల దినోత్సవం గా ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని, వికలాంగుల సామాజిక, ఆర్థిక భద్రత, హక్కుల కొరకై ఐక్యరాజ్యసమితి అనేక చట్టాలు చేయడం జరిగిందని వివరించారు. దివ్యాంగుల పట్ల సానుభూతి, పరోపకార తత్వం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం జి రాజు, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, హెచ్ ఎం ఆర్‌డిఎస్ భూపాలపల్లి వ్యవస్థాపకులు రజిత తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులే మహిళా హక్కులుగా పరిగణించాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల



**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

మానవ హక్కులే మహిళా హక్కులుగా పరిగణించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగింటి రత్నమాల అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఐద్వా జిల్లా కమిటీ నాయకులు వంగాల లక్ష్మి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నలిగంటి రత్నమాల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా మహిళలు సామాజిక అణచివేతకు గురవున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహిళలను భారతమాతలుగా చెప్పుకుంటూనే మహిళా హక్కులను మను ధర్మ భావజాలంతో అణచి వేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులైన మహిళా 33 శాతం రిజర్వేషన్లు నియోజకవర్గాల పునర్విభజన పేరిట మళ్లీ మూలన పడ్డాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేవలం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల దషానే మహిళా రిజర్వేషన్లను ఆమోదించిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే మహిళా బిల్లును అమలుపరచాలన్నారు. మరోవైపు మహిళా హక్కులను కాలరాస్తూ మణిపూర్‌లో తెగల మధ్య సమస్యను మహిళలపై వద్ది మహిళలను చిత్రహింసలు చేస్తూ రోడ్లపై వ్యవస్థలనుగా చేసి ప్రదర్శింపజేస్తుంటే బీజేపీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళలపై జరుగుతున్న అణచివేతపై పెదవి విప్పాలన్నారు. బేటి బచావో బేటి పడావో అంటూ నినదిస్తున్న నినాదాలు ఆచరణకు నోచుకోవడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ 37శాతం మాత్రమే యువతులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. మహిళలు నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతుంటే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మోయలేని భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారంటీలని మహిళా సంఘాలు ఆహ్వానిస్తున్నాయన్నారు. నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం వంట గ్యాస్‌పై 500 రూపాయలకు ఇవ్వాలని డ్వాక్రా మహిళలకు అభ్యాసం పెన్షన్లు ఐదు లక్షల నుంచి పది లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని పేద ప్రజలందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై మహిళా లోకాన్ని పెద్ద ఎత్తున కదిలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఎస్ ప్రీతి, సహాయ కార్యదర్శులు రజిత, శ్రీదేవితోపాటు శ్రీలత, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల పక్షాన పోరాడే ఏకైక సంఘం ఏఐటీయూసీ : మోటపలుకుల రమేష్

**నవతెలంగాణ -కోల్ బెల్ట్**

సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కులపై పోరాడే ఏకైక కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) మాత్రమేనని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేశ్ అన్నారు. ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 గనిలో పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ కు రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో ఏఐటీయూసీ సాధించిన హక్కుల గురించి తెలిపారు. ఏఐటీయూసీ గెలుపు సింగరేణి సంస్థ, కార్మికుల భవిష్యత్ రీత్యా అనివార్యమని, అధిక మెజారిటీతో సంఘాన్ని గెలిపించాలని కార్మికులను కోరారు. గతంలో గుర్తింపు పొందిన బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ గత పది సంవత్సరాలుగా కార్మికులకు ఒర గబెట్టిందేమీ లేదని అన్నారు. కారుణ్య నియామకాల పేరుతో మెడికల్ దందాకు తెరలేపి లక్షలకు లక్షలు వెనకేసుకున్నారని, కార్మిక సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. టీబీజీకేఎస్ సింగరేణి జేబు సంఘంగా మారి కార్మికులకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టియుసిలో టీబీజీకేఎస్ నాయకులు అధికారం కోసం ఎగబడుతూ కార్మికులను మభ్యపెట్టి పైరవీలు చేసుకోవచ్చని అందులో చేరుతున్నారన్నారని విమర్శించారు. పది సంవత్సరాలుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన ఐఎన్టియుసికి కార్మికుల సమస్యల మీద కనీస అవగాహన కూడా లేదని అన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. 27వ తేదీన జరిగే ఎన్నికలల్లో ఏఐటీయూసీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ విజయేందర్, వైస్ ప్రెసిడెంట్ రామ్ చందర్, బ్రాంచ్ నాయకులు చంద్రమౌళి, రవికుమార్, కష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజన్న, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కుడుదుల వెంకటేష్, గణేష్, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, రాంబాబు, హనుమంతు, సత్యనారాయణ, నవీన్, మనోజ్, సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి సీతక్కకు ఉపాధి హామీ ఉద్యోగుల విజ్ఞప్తి

**నవతెలంగాణ -తాడ్వాయి**

ములుగు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొంది రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పదవి పొందిన డాక్టర్ సీతక్క ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లంజపల్లి రాము ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉద్యోగులందరికీ కలిసి హైదరాబాదులోని ఆమె నివాసంలో పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి సీతక్కకు ఉపాధి హామీ సమస్యలను మంత్రి దష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం నుండి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మంత్రి కావడం గర్వకారణం అన్నారు. జిల్లాలో త్వరలోనే ప్రజా ప్రభుత్వానికి అభినందన సభ ఉపాధి ఉద్యోగుల ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. వీలుంటే ఈ సభకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు కూడా ఆహ్వానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ఏపీవో రాజు సునీత రాము సదయ్య సురేష్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

- రూ.80 వేల ఆస్తినష్టం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ఓ పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో చోటుచేసుకుంది. పంచాయతీ,గ్రామస్తుల పూర్తి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన జనగామ అర్జయ్య భార్య, ఆయన కుమారుడు అనారోగ్యం కారణంగా కరీంనగర్ ఆస్పత్రికి వెళ్లారు. ఇంట్లో ఉన్న కుమార్తె ఉదయం పూజలు చేస్తు దేవుడికి దీపం పెట్టింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ద్విపం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పూరిల్లు అంటుకొని పాక్షికంగా బుగ్గిపాలైంది. గమనించిన చుట్టుపక్కల వారు మంటలు ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, సామగ్రి, విద్యుత్ వస్తువులు, నగదు తోపాటు ఇల్లు బుగ్గిపాలయింది. దీంతో బాధిత కుటుంబానికి రూ.80 వేల వరకు నష్టం జరిగి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. సంఘటన స్థలాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి నరేశ్ పరిశీలించి ఉన్నతాధికారుల దష్టికి తీసుకపోతానన్నారు. ఆర్థికంగా బాధిత అర్జయ్యకు ఇద్దరు మూగ పిల్లలే కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మధ్యప్రదేశ్ సీఎంగా మోహన్ యాదవ్ ఎన్నిక

- యాదవ సంఘాల సంబరాలు



**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ఎన్నికపై అఖిల భారత యాదవ్ మహాసభ కాటారం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు నిర్వహించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ బిడ్డను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడంపై మధ్యప్రదేశ్ ప్రజలకు హదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు. మోహన్ యాదవ్ 2013లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై గతంలో మంత్రుగా పని చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘము నాయకులు యాధండ్ల రామన్న యాదవ్,సిద్ది లింగమూర్తి యాదవ్,చింతల కుమార్ యాదవ్, కిష్టయ్య యాదవ్,గడ్డం చెంద్రయ్య యాదవ్,మూడెత్తుల రవి యాదవ్,కోడారి బాపు యాదవ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



## 'అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి'

**నవతెలంగాణ -తాడ్వాయి**

పిల్లల పోషణలో మొదటి గురువైన అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కురెందుల సమ్మక్క అన్నారు. తెలుగు నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజార్టీతో గెలిచి సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు హైదరాబాద్‌లోని నివాసంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నాయకులతో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఎమ్మెల్యేగా ఉండి మా అంగన్వాడికి సమస్యలకు వెన్నుదండగా ఉండి మాకు సహకరించిన సీతక్క మంత్రిగా ఉండడం హర్షించదగ్గ విషయమని మా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు సరోజన, రాష్ట్రస్థాయి అంగన్‌వాడీ టీచర్లు నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు

**నవతెలంగాణ-మహదేవపూర్**

మండల కేంద్రంలో బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం సాయంత్రం ఎస్ఐ భవన సేన ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. సరి అయిన ధ్రువీకరణ లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట స్థానిక పోలీసులు ఉన్నారు.



## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- సహస్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బి హంజీ

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని మండలంలోని పస్రా సహస్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బీ హాంజీ అన్నారు. మంగళవారం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలంటూ సహస్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 163 జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం తాహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హంజి మాట్లాడుతూ ఆటో ఫిట్నెస్ మరియు ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే భరించాలని అన్నారు. స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల కిరాయిలు లేక నష్టపోతున్న ఆటో కార్మికులకు ఆర్థిక సహా యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఆటో వత్తిలో ఉండి దుర్భ ర జీవితాలను గడుపుతున్న ఆటో డ్రైవర్లకు ప్రతినెల 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అద్దె ఇళ్లలో ఉంటున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఆటో యూనియన్ డ్రైవర్లు అందరూ పాల్గొన్నారు.